RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 260 | ఆదివారం, మార్చి 01 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మినారాయణ, | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

- ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు
- పారిశ్రామికీకరణలో తెలంగాణ ఆదర్శం కావాలి
- ప్రతి ప్రభుత్వ ఆఫీస్‌కు సొంత భవనం ఉండాల్సిందే
- పాత పద్ధతి నుంచి..సాంకేతికంగా అప్‌డేట్ కావాల్సిందే
- ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలి
- నిర్ణీత సమయంలో ఫైళ్లు క్లీయర్ చేయాల్సిందే
- ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టి పనిచేయండి
- అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్



## ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. మార్చి 4 న జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడుతానని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరు తో 99 రోజుల కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నాం..కేంద్రం ఏర్పాటు చేసిన ఏ ఐ సమావేశం నిర్వహణ పైన కొన్ని విమర్శలు వచ్చాయి.. మిగతా2లో...

## వేట్లపాలెం బాణసంచా తయారీ పరిశ్రమలో

# భారీ పేలుడు

### పేలుడు ఘటనలో 20మంది మృతి...పలువురికి గాయాలు

- సామర్లకోట సమీపంలోని వేట్ల పాలెం వద్ద ఘటన
- పేలుడు ధాటికి దట్టంగా అలముకున్న పొగ
- 5 కి.మీ వరకు పేలుడు శబ్దాలు వ్యాప్తి
- రంగంలోకి దిగిన రెండు ఫైర్ ఇంజన్లు
- పేలుడు ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి
- సహాయక చర్యలపై అధికారులకు ఆదేశాం
- ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి





**కాకినాడ,ఫిబ్రవరి 28 :** కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 21కు చేరింది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. మరో 9మంది తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు.అయితే, వేట్లపాలెంలో బాణసంచా ప్రమాద స్థలిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వాహనంలో వేట్లపాలెం చేరుకున్నారు. బాణసంచా పేలుడు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. పేలుడు ఘటన తీరును అధికారులు సీఎంకి వివరించారు. ఈ ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన మిగతా2లో...



## ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

- టీచర్ల జీతలు తగ్గించాలని సూచిస్తారా..?
- విద్యారంగ అభ్యున్నతికి ఒక్క సిఫార్స్ ఏదీ..?
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్

**హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** ఇటీవల సిఎం రేవంత్‌కు సమర్పించిన విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని మిగతా2లో...

## ఇరాన్‌లో స్కూల్‌పై బాంబు దాడి

- 40మంది మృతి చెందినట్లు సమాచారం
- చాలామందికి గాయాలు..కొందరి పరిస్థితి విషమం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 28 :** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలుసంయుక్త దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ క్రమంలోనే హార్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లోని ఓ బాలికల పాఠశాలపై జరిగిన దాడిలో 40 మంది మృతి చెందినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరో 45 మంది గాయపడినట్లు తెలిపింది. మిగతా2లో...

## దేశవ్యాప్తంగా హెచ్‌పివి వ్యాక్సినేషన్..

- ప్రారంభించిన ప్రధాని మోదీ



**రాజస్థాన్,ఫిబ్రవరి 28 :** దేశవ్యాప్తంగా హ్యూమన్ పాపిలోమా వైరస్‌ని కట్టిడిచేసే వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రధాని నరేంద్రమోదీ శనివారం రాజస్థాన్ లోని అజ్మీర్‌లో నగరంలో ఈ కార్య క్రమాన్ని ప్రారంభించారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తోపాటు, నివారించదగిన మరికొన్ని రకాల క్యాన్సర్లను అరికట్టడమే లక్ష్యం గా కేంద్రం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ కార్యక్రమంలో మిగతా2లో...

## కోకాపేటలో జలమండలికి 3.95 ఎకరాల భూమి

- గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు నిర్మాణాలు
- హరీష్ రావు వ్యాఖ్యలపై ప్రభుత్వ వివరణ



**హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** కోకాపేట్ నియోపోలిస్‌లోని శారదా పీఠం భూముల వ్యవహారంలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపణలు సంధించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. హరీశ్ రావు వ్యాఖ్యలపై మిగతా2లో...

విలేకరులు కావలెను

తెలుగు భాషపై పట్టు, స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన యువతీ యువకులకు

జర్నలిస్టుగా పనిచేసేందుకు గొప్ప సదవకాశం

హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

నూతన ఒరవడి, సంచలన కథనాలతో మీ ముందుకు దూసుకొస్తున్న "హైదరాబాద్ ఎస్టేట్ దినపత్రిక" కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాలు డివిజన్ల స్థాయిల్లో పనిచేయుటకు ఇన్ ఛార్జీలు, విలేకరులు కాలెను

hyderabadestatetelugudaily999@gmail.com

Cell : 9951693876, 9848456534 ఎడిటర్ : బట్టు లక్ష్మినారాయణ,

## పామాయిల్ రైతులకు శుభవార్త

- టన్నుకు 21546-లకు చేరుకున్న గెలల ధర
- 15024 మంది రైతులకు రూ. 2 కోట్ల మేర అదనపు లబ్ది
- పామ్ సాగును లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఆయిల్ ఫెడ్ ఫాక్టరీలలో ఆధునిక యంత్రాల ఏర్పాటు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



**హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, రాష్ట్రంలో పంట మార్పిడి ఆవశ్యకత మరియు వంట నూనెలను డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఆయిల్ పామ్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మిగతా2లో...

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

# ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రణాళికా బద్ధంగా జీహెచ్ ఎం సీ ని మూడు కార్పొరేషన్ లు గా విభజించాం..కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన కార్యాచరణ పైన అధికారులు దృష్టి పెట్టాలి..ఫ్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉంది..ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలి. పారిశ్రామికీకరణ లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని అంటూ.. దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సేవా రంగంలో వస్తున్న పెను మార్పులు గమనంలోకి తీసుకోవాలి..శాఖలపైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలి.. శాఖలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి..ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు.. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలి..బడ్జెట్ ప్రతిపాదన లో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల పైన ప్రతి శాఖ దృష్టి పెట్టాలి..అధికారులు అప్రమత్తం గా ఉండాలి సర్వీస్ సెక్టార్ ను పూర్తి గా ప్రక్షాళన చేయాలి..ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఫైల్ విధానం ఉండాలి..నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీ లతో చేసుకున్న ఒప్పందాలు ,పెట్టుబడులు గ్రౌండ్ కావాలి..పాత కాలం సర్వర్ లను అప్డేట్ చేసుకోవాలి..సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి..ఇందులో సాంకేతికత ను వినియోగించు కోవాలి నిజమైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందాలి. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ పైన దృష్టి పెట్టాలి..ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితిని ని మార్చబోతోంది..మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాం ..ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలి.డిజిటల్ గవర్నెన్స్ పైన దృష్టి పెట్టాలి..నాణ్యమైన విద్య ను అందించడం పైన దృష్టి సారించాలి..వంద నియోజకవర్గాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించుకోబోతున్నాం .. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తాం..ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు మెరుగుపడాలి..ప్రాంతాల వారీగా మెడికల్ డేటా తయారు చేయాలి.ప్రతి సెక్రటరీ తమ శాఖ లల్లో బెస్ట్ ప్రోగ్రామ్ ను డిజైన్ చేసుకోవాలి..మార్చి 6 నుంచి 99 రోజుల ప్రణాళిక జూన్ 12 వరకు జరగబోతుంది.జూన్ 2 వరకు ప్రతి ఆఫీస్ పరిశుభ్రంగా కావాల్సిందే. జూన్ 2 తెలంగాణ కు పండుగ..పండుగ ను అంతా ఘనంగా జరుపుకోవాలి.మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రతి అధికారి పాల్గొనాలి..మినహాయింపు లు ఉండవు శాఖ ల మధ్య సమన్వయం ఉండాలి.ప్రతి ఎన్నికలో ప్రజలు నాకు కావాల్సిన బలాన్ని ఇచ్చారు.ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మనం ప్రజలకు మంచి చేయాల్సి ఉందని సిఎం రేవంత్ సూచించారు.

# రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

**కింగ్ కోఠి ఆస్పత్రిలో ప్రారంభించిన మంత్రి దామోదర**

**ఆడపిల్లలను క్యాన్సర్ బారినుంచి రక్షించే ప్రక్రియ**

**తల్లిదండ్రులు ఇందుకు ముందుకు రావాలన్న మంత్రి దామోదర**




**హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** హైదరాబాద్ కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం ప్రారంభించారు. వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు మంత్రి వ్యాక్సినేషన్ సర్టిఫికె ట్లను అందజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొన సాగనున్న ది. తొలి నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిట ళ్లు, ఏరియా హాస్పిటళ్లు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో అందుబాటులో వ్యాక్సినేషన్ ఉండను న్నది.. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అందుబాటులోకి రానున్నది. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ ఈ రోజు మనం ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించుకున్నాం అన్నారు. ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టుకున్నాం అన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది.దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10శాతం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి మన ప్రభుత్వం ఒక సమగ్ర క్యాన్సర్ పాలసీని రూపొందించింది. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్ కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేశాం.వ్యాధిని ముందే గుర్తించడానికి మొబైల్ స్క్రీనింగ్ యూనిట్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఆరోగ్య మహిళ క్లినిక్‌ల ద్వారా మహిళలకు విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. త్వరలోనే క్యాన్సర్‌ను నోట్ఫి÷బుల్ డిసీజ్‌గా ప్రకటించి, వ్యాధి నియంత్రణకు మరింత పకడ్బందీ చర్యలు తీసుకోబోతున్నాం.కేన్సర్ చికిత్సా రంగంలో ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని సలహాదారుగా నియమించు కుని, ఆయన సలహాలు, సూచనలతో కేన్సర్ కట్టడికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది.ఆ వైరస్‌ను అంతం చేయడానికే... ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ మనం ప్రారంభించుకున్నాం. ఈ డ్రైవ్‌లో భాగంగా, 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లు లోపు ఉన్న బాలికలందరికీ మనం వ్యాక్సిన్ వేయబోతున్నాం.

# మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ



**హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మంది మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు. గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందజేశారు. గతేడాది నవంబర్ 17న మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. మక్కా నుంచి బయలుదేరిన బస్సు ముందు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మదీనా ప్రమాదం గురించి తెలియగానే సహాయ చర్యలపైన కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ప్రస్తావించారు. మంత్రి అజారుద్దీన్‌ను వెంటనే మదీనా పంపించానుని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దేశం బయట జరిగే ప్రమాదాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించదని.. కానీ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి సహాయం ప్రకటించామని అన్నారు. నాంపల్లి అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని ప్రజకు కలిగించామని చెప్పుకొచ్చారు. అందుకే కుటుంబాలను సెక్రటేరియట్‌కి పిలిచి పరిహారం అందించామని వివరించారు. ఇది ప్రజల ప్రభుత్వమని.. ఆందోళన చెందొద్దని అన్నారు. ప్రజల కష్టం, ఆనందంలో మీతో ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ ప్రభుత్వం మీది.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉంటామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మదీనాలోప్రమాదఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకుపంపామని సీఎం గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకుతక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనాపంపించామన్నారు. అక్కడిభారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నతుల్బఖీలోచేయించామన్నారు. ఈ చెక్కులను ఇళ్లకు పంపించవచ్చని.. కానీ మీ అందరితోకలవాలని... మీకు అండగాఉంటామనే భరోసాకల్పించాలనే ఉద్దేశంతోనే సచివాలయానికి పిలిపించామని సీఎం అన్నారు. ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకుపంపుతున్నానని సీఎం తెలిపారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మతపెద్దలకేఅప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హజ్కమిటీఛైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ఫహీంఖురేషి, రాష్ట్ర మైనార్టీ÷నాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.ఈ నెల ముస్లింలకు చాలా పవిత్రమైనదని..అంతా కలిసి మెలిసి ముందుకెళ్దామని పిలుపునిచ్చారు.

# మీ ప్రభుత్వంపై తిరగబడండి

**మీకు అండగా మా సైనిక శక్తి ఉంటుంది**

**ఇరాన్ ప్రజలకు ట్రంప్ సందేశం**

**వాషింగ్టన్,ఫిబ్రవరి 28 :** అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై చేపట్టిన దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. ఎన్ని హెచ్చరికలు చేసినా అణుకేంద్రాల పునర్నిర్మాణం, క్షిపణులను అభివృద్ధి చేస్తుండటంతో ఇరాన్‌పై భారీ సైనిక చర్య చేపట్టామని ప్రకటించారు. ఇరాన్ ప్రజలకు బహిరంగంగా తొలిసారి కీలక సందేశం ఇచ్చారు. దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్న ఇరాన్ ప్రజలకు ఇది విముక్తి కల్పించే సందర్భమని అన్నారు. 'ఇరాన్ ప్రజలకు విముక్తి కలిగించే సందర్భం వచ్చింది. తరతరాలకు మీకు లభించే ఏకైక గొప్ప అవకాశం ఇదే కావచ్చు. అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా నిలుస్తుంది. మేము పని పూర్తి చేసే సమయానికి మీ ప్రభుత్వాన్ని మీరు స్వాధీనం చేసుకోవాలి' అని ఇరాన్ ప్రజలకు ట్రంప్ పిలుపునిచ్చారు. ఇరాన్ భద్రతా దళాలను ఉద్దేశించి మాట్లాడుతూ, తక్షణమే వారు ఆయుధాలు విడిచిపెట్టాలని, అలాచేస్తే వారికి రక్షణ కల్పిస్తామని, తిరగబడితే మరణం తప్పదని హెచ్చరించారు. ఈ చారిత్రక ఘట్టంలో ఇరాన్ ప్రజలకు అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా ఉంటుందన్నారు. గతంలో ఏ అమెరికా అధ్యక్షుడు ఈ తరహాలో స్పందించేందుకు ముందుకు రాలేదన్నారు. కాగా, 'అపరేషన్ షీల్డ్ ఆఫ్ జూడా' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ శనివారంనాడు క్షిపణి దాడులు జరిగింది. ఈ దాడులలో రాజధాని నగరమైన టెహ్రాన్‌లో పలు ప్రాంతాలు దద్దరిల్లాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ కార్యాలయం సమీపంలో దాడులు జరగడంతో కలకలం రేగింది. ఇరాన్ ప్రతిదాడికి దిగొచ్చంటూ ఇజ్రాయెల్ తన పౌరులను హెచ్చరించింది. ముందస్తుగా ఇరాన్, ఇజ్రాయెల్‌లు తమ గగనతలాలను మూసివేశాయి. మరోవైపు, ఇరాన్‌లోని భారతీయ పౌరులకు అక్కడి ఇండియన్ ఎంబసీ కీలక సూచనలు చేసింది. అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు పెట్టుకోవద్దని, ఇళ్లల్లోనే ఉండాలని సూచించింది. అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటించాలని కోరింది.




# వేట్లపాలెం బాణసంచా తయారీ పరిశ్రమలో భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

వారి కుటుంబాలను ఆదుకునేందుకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు, బాధితులకు అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని మాటిచ్చారు. అలాగే మృతుల కుటుంబాల పిల్లల విద్య బాధ్యతను పూర్తిగా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. వారి చదువు పూర్తయ్యే వరకు అవసరమైన అన్ని ఖర్చులనూ భరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ఎంత ఖర్చయినా మెరుగైన వైద్యం అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. ఆర్డీవో, డీఎస్పీ, అగ్నిమాపక శాఖాధికారి, కార్మిక శాఖ అధికారులను సస్పెండ్ చేసినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బాధ్యతల నిర్వహణలో విఫలమైన వారిపై మరింత కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన బాణసంచా వ్యాపారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వారి ఆస్తులను జప్తు చేసి బాధితులకు అందజేస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. గత ఏడాది కొమరపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటన తర్వాత ప్రభుత్వం ఒక ప్రత్యేక పాలసీ రూపొందించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ పాలసీని పూర్తిగా అమలు చేసి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం అందించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. బాధితుల పట్ల ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.సిఎం వెంట హోంమంత్రి అనిత, బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఉన్నారు.

# దేశవ్యాప్తంగా హెచ్‌పివి వ్యాక్సినేషన్..

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా దేశమంతటా 14 సంవత్సరాల లోపు వయస్సున్న బాలికలకు 'గార్డాసిల్' అనే టీకాను ఉచితంగా ఇస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, స్కూళ్లలో ఈ టీకాలు వేస్తున్నారు. ఈ వ్యాక్సిన్ హెచ్‌పీవీ టైప్ 16, 18తోపాటు టైప్ 6, 11 రకాల నుంచి కూడా రక్షణ కల్పిస్తుందని కేంద్రం తెలిపింది.

# ఇరాన్‌లో స్కూల్‌పై బాంబు దాడి

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ పారామిలిటరీ 'ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్'కు ఈ ప్రాంతంలో స్థావరం ఉంది. అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ ఘటనపై ఇంకా స్పందించలేదు. సదరన్ ఇరాన్?లోని మినాబ్ సిటీలో ఉన్న ఒక ఎలిమెంటరీ గర్ల్స్ స్కూల్‌పై ఇజ్రాయెల్ బాంబులేసింది. ఈ దాడిలో 40 మంది విద్యార్థినులు చనిపోయారు. చాలా మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. మినాబ్ సిటీ ఈ బాంబు దాడులతో వణికిపోయింది. మధ్యాహ్నం 2 గంటల 45 నిమిషాల సమయంలో ఈ ఘటన జరిగింది. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలను కూడా ఇరాన్ టార్గెట్ చేసింది. సౌదీ అరేబియా, అబుదాబితో సహా 8 దేశాలపై ఇరాన్ మిస్సైల్స్‌తో అటాక్ చేస్తుండటంతో యూఏఈ, బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలు భయంతో వణికిపోతున్నాయి. బెహ్రాయిన్‌లోని అమెరికా మిలటరీ బేస్‌పై ఇరాన్ బాంబు దాడులు చేసింది. ఈ దాడి దృశ్యాలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ఖతార్ రాజధాని దోహాలో కూడా రెండు ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించినట్లు ఖతార్ రక్షణ శాఖ ధృవీకరించింది. ఇదిలా ఉండగా.. బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలపై ఇరాన్ అటాక్స్‌ను సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది.

# ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముందని నిలదీశారు. విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు.ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

# కోకాపేటలో జలమండలికి 3.95 ఎకరాల భూమి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం శనివారం క్లారిటీ ఇచ్చింది. నియోపోలిస్‌లో జలమండలికి అదనంగా 3.95 ఎకరాల భూమి కేటాయింపు చేసినట్లు వివరించింది. ఇప్పటికే ఉన్న 8.75 ఎకరాలు ఎంబీఆర్, ఈఎల్ఎస్ఆర్ ల నిర్మాణానికే సరిపోతాయని స్పష్టం చేసింది. ఓహెచ్‌టీ, సైట్ ఆఫీస్, మెయింటెనెన్స్ కోసం అదనపు భూమి అవసరమని జలమండలి ప్రభుత్వాన్ని అభ్యర్థించిందని గుర్తు చేసింది. 592 మీటర్ల ఎత్తులో భూభాగం - గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు అనుకూలమని ప్రభుత్వం స్పష్టం చేసింది. పంపింగ్ అవసరం లేకుండా నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతుందని స్పష్టత ఇచ్చింది. బోజగుట్ట రిజర్వాయర్‌కు గోదావరి జలాల గ్రావిటీ సరఫరా చేస్తామని వివరించారు. తద్వారా ఓల్డ్ సిటీ, షేక్‌పేట్, రెడ్ హిల్స్, మెహిదీపట్నం ప్రాంతాలకు లాభం చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది.అంతేకాకుండా కరెంట్ ఛార్జీలు భారీగా ఆదా అవుతాయని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఇక గోదావరి ఫేజ్- ప్రాజెక్ట్ ద్వారా అదనంగా 300 ఎంజిడి నీటి తరలింపు లక్ష్యంగా నిర్ణయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# పామాయిల్ రైతులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

తెలియజేసారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటికి టన్నుకి ఆయిల్ పామ్ గెలల ధర రూ12534 /- ఉండగా ఈ నెల ఆయిల్ పామ్ గెలల ధర రూ21546/- పెరగడం తో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఆయిల్ పామ్ రైతులకు అధిక ధరలను అందించి ఆయిల్ పామ్ సాగును లాభ సాటిగా చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్ వారి ప్రోసెసింగ్ మిల్లులలో నూనె రికవరీ శాతం మరియు ముడి పామాయిల్ అమ్మకం ధరల ఆధారంగా ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయించడం జరుగుతుంది. అయితే తెలంగాణ ఆయిల్ ఫెడ్ ద్వారా నడపబడుతున్న అప్పరావ్ పేట మరియు అశ్వరావుపేటలోని ఆయిల్ పామ్ కర్మాగారాలలో నూతన టెక్నాలజీతో కొత్త యంత్రాలు ఏర్పాటు చేయడం మరియు ఉన్న యంత్రాలను అధునికరించడం వల్ల ఆయిల్ పామ్ గెలల నుండి వచ్చే నూనె రికవరీ శాతం టన్నుకు 20.01 శాతముకు పెరగడం వల్ల టన్నుకు ఆయిల్ పామ్ గెలల ధర పెరుగుదలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రివర్యులు తెలిపారు.

RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైద్రాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

తెలుగు దిన పత్రిక

## నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో.**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి28:-ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త గ్రామానికి చెందిన మోటే స్వాతి భర్త మోటే శ్రీనుకు వైద్య ఖర్చుల నిమిత్తం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ అండ్ కింద రూ.2 లక్షల 50వేల ఎల్ ఓ సి..ని సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్, మాజీ ఎంపీటీసీ మోటే శ్రీశైలం, ఉప సర్పంచ్ దింది మధుకర్ రెడ్డి, లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలబడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు:ముచ్చర్ల మాధవి, నల్లల్ల మమత, ఎరుకల జ్యోతి, మొక్కపల్లి మహేష్,బూరె కళమ్మ, కలకొండ పద్మ బీరప్ప,బన్నే జంగయ్య, సంగం మల్లేష్,బేత జంగయ్య, జాల మహేష్, బూరె కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కందుకూర్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలు-విద్యార్థులకు పోలీస్ ఇన్స్పెక్టర్ సందేశం





హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో విజిబుల్ మరియు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా కందుకూర్ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ను కందుకూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.సీతారాం సందర్శించారు.జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన ఇన్స్పెక్టర్,విజ్ఞానం మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. శాస్త్రీయ ఆలోచన విధానం పెంపొందితే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని,విద్యార్థులు ప్రశ్నించే స్వభావాన్ని అలవర్చుకొని కొత్త ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని సూచించారు.అలాగే,సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మంచి పౌరులుగా ఎదగాలని,పోలీస్ శాఖ ఎల్లప్పుడూ విద్యార్థుల అభివృద్ధి మరియు భద్రతకు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు గృహప్రవేశం... ముఖ్య అతిథిగా డాక్టర్ తీగల అనిత రెడ్డి.



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పరిధిలోని నల్లచెరువు తండాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ తీగల అనిత రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,పేదలకు గృహ వసతి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజలకు అందుబాటులో సంక్షేమ పథకాలు చేరేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవుల యాదయ్య, గుల్లూరి రాజు, చిన్న తుప్పర సర్పంచ్, కాట్రావత్ పంత్య నాయక్ (కాంటెస్ట్ సర్పంచ్),కాట్రావత్ అర్చాన్ శాంతి నాయక్ (ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఑ 6వ వార్డు సభ్యులు),పెద్దమ్మ తండా మాజీ సర్పంచ్ విట్టల్ నాయక్,నేనవత్ శ్రీను,విట్టల్ నరసింహ నాయక్,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ శ్రేణులు,ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు మరియు స్థానికులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి



హైదరాబాద్ ఎస్టేట్ దేవరకొండ ప్రతినిధి :- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ కొండమల్లెపల్లి మండలం బుడ్డోని తండాలో శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆకాంక్షించారు దైవ చింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందన తెలిపారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ నేనావత్ కిషన్ నాయక్ ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ విద్యా విధానం2026 పై సమగ్ర చర్చలు జరపాలి మరియు కొన్ని అంశాలను సవరణ చేయాలి

**- యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ**

**- వెంటనే రాష్టానికి విద్య శాఖ మంత్రిని నియమించాలి**

**- శ్రీ చైతన్య. నారాయణ విద్యసంస్థలకు కొమ్ము కాస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**




హైద్రాబాద్ ఎస్టేట్ వరంగల్ ఇంచార్జి ప్రకాష్ :

తెలంగాణ రాష్ట్ర విద్యా విధానం పై ఆకునూరి మురళి చైర్మన్ రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసిన విద్యా విధానం2026 పై సమగ్రంగా చర్చించి కొన్ని సవరణలు చేయాలని హనుమకొండ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి ముఖ్య అతిథిగా హాజరైనారు. అనంతరం ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విద్యా విధానం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న అంశం సరైనదే కానీ పాఠశాల విద్య అనేక సవాళ్లు ఎదుర్కొంటుంది దానిపై ఇంకా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని అదేవిధంగా రాష్ట్రంలో ఎఫ్ సెట్ రద్దు చేయాలన్నటువంటి అంశాలపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని వారు తెలిపారు. అదేవిధంగా ఎఫ్ సెట్ రద్దు వల్ల పేద విద్యార్థులు ఇంజనీరింగ్, వ్యవసాయ విద్యకు దూరమవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఇంటర్మీడియట్ విద్య అంటే శ్రీ చైతన్య, నారాయణ కళాశాలలో అనేక మంది విద్యార్థులు చదువుతున్నారని ఎఫ్ సెట్ రద్దు చేయడం వల్ల కేవలం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత తో ఇంజనీరింగ్ సీట్ అంటే విద్యా వ్యాపారాన్ని పెంపొందించడానికేనని వారు తెలిపారు. ఇప్పటికే శ్రీ చైతన్య, నారాయణ ఇతర విద్యాసంస్థలు విద్యను బట్టి పట్టించి మార్కుల కోసం అనే విధంగా చదువులను కొనసాగిస్తున్నారని ఇప్పుడు ఈ విధానం అమలు అయితే విద్యార్థులకు బట్టి సిస్టం అలవాటు చేసి రేపు భవిష్యత్తులో వృత్తివిద్య కోర్సులో రాణించకుండా పోయే ప్రమాదం ఉంటుందని వారు వాపోయారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కనీస వసతులు లేకుండా విద్య కొనసాగుతుందని దీనివల్ల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ఏ విధంగా సాధిస్తారని ప్రశ్నించారు. అదేవిధంగా ఉన్నత విద్యలో పాలకమండలి వ్యవస్థలో ఐఏఎస్ అధికారి మరియు పారిశ్రామికవేత్తలకు అవకాశం కల్పి ంచాలనే అంశాలపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ విద్యపై కూడా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కోర్సులలో ప్రావీణ్యం కలిగే విధంగా సిలబస్ మార్చాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. విద్యా రంగ ప్రైవేటీకరణ కు అవకాశం ఇచ్చే విద్యా కమిషన్ నివేదిక లోని అంశాలను తిరస్కరించాలని కోరారు. కమిషన్ ఇచ్చిన. సిఫార్సు లపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తామని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే రాష్ట్రంలో ఉన్న అన్ని విద్యార్థి సంఘాలు మరియు మేధావులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి రాజేష్ నాయకులు సంపత్ జగపతి మహేష్ రాకేష్ ప్రశాంత్ రాజు పాల్గొన్నారు

## నిన్నటి వరకు ఒక లెక్క..! నేటి నుండి మరో లెక్క..! పాండురంగారెడ్డి

**నిర్ణయాత్మక పోరాటం దిశగా..: "సరికొత్త వ్యూహంతో సమర శంఖం కప్పాటి పాండురంగారెడ్డి**

**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి**



లిక్కర్ స్కాం అనేది ఓ రాజకీయ ప్రేరేపిత కుట్ర అని తేల్చిన న్యాయస్థానంనిన్నటి వరకు రాజకీయాల్లో మాపై బురదజల్ల డానికి, మమ్మల్ని హేళన చేయడానికి గిట్టని వారికి ఉన్న ఏకైక అస్త్రం "లిక్కర్ కేసు". ఏ చర్చ జరిగినా, ఏ అంశం వచ్చినా ఆఖరుకు ఈ నిరాధారమైన ఆరోపణల దగ్గరికే తీసుకొచ్చి, అపహాస్యం చేసేవారు. ఎంత నిజాయితీగా ఉన్నా.. ఆ మరక చూపి రాజకీయంగా ఎదుర్కోవాలని కుట్రలు పన్నారు. కానీ, ఊహించని విధంగా కొన్ని రోజుల్లోనే రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది! ధర్మం గెలిచింది! ఇక రాజకీయాల్లో మాపై ఎలాంటి నెగెటివ్ నరేషన్ లేదు.. అంతా పాజిటివ్ వైబ్ మాత్రమే!సాధారణంగా మన దేశంలో కుంభకోణాల కేసుల విచారణలు, తీర్పులు రావడానికి దశాబ్దాల కాలం పడుతుంది. దేశ చరిత్రను గమనిస్తే:

ఒక సినీ నటి హత్య కేసులో తీర్పు రావడానికి ఏకంగా 24 ఏళు పట్టింది.దాణా కుంభకోణం కేసులో తొలి తీర్పు రావడానికి 17 ఏళ్లు పట్టింది.వై.ఎస్. జగన్ కేసు గత 13 ఏండ్లుగా కొనసాగుతూనే ఉంది.ఓటుకు నోటు కేసు 11 ఏండ్లుగా ఇంకా నడుస్తూనే ఉంది.హర్షద్ మెహతా స్టాక్ మార్కెట్ కుంభకోణం తీర్పుకు 11 ఏళ్లు పట్టింది.సత్యం కార్పొరేట్ ఫ్రాడ్ కేసులో తీర్పు రావడానికి 6 ఏళ్లు పట్టింది.ఇలాంటి పరిస్థితుల్లో, ఒక కుంభకోణం అంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ లిక్కర్ కేసు తీర్పు రావడం కూడా అంత ఈజీ కాదని, బహుశా జీవితకాలం పడుతుందేమో అని అందరూ భావించారు. పైగా ఆయా కుంభకోణాల్లో న్యాయస్థానాలు నేరాలను నిర్ధారించి, దోషులకు శిక్షలు కూడా విధించాయి.?కానీ, లిక్కర్ కేసు అనేది అసలు ఒక స్కామే కాదు! ఇదొక రాజకీయ ప్రేరేపిత కేసు అని, కేవలం కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఈ తప్పుడు ఆరోపణలు చేశారని గౌరవ న్యాయస్థానం స్పష్టం చేసింది. అందులో నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొన్న వారికి పూర్తి స్థాయి "క్లీన్ చిట్" ఇచ్చి, వారి నిజాయితీని లోకానికి చాటిచెప్పింది.

సత్యమేవ జయతే అని మరోసారి నిరూపితమైంది. ఈ తీర్పుతో రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం మొదలైంది! కప్పాటి పాండురంగా రెడ్డిఅధ్యక్షులు, తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా, మాజీ చైర్మన్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ.

## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**- తెలుగు రాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్న మంత్రి.**





(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి28:-

తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, శనివారం నాడు వేకువ జామున విజయవాడలోని కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ, ప్రసాదాలు మంత్రికి అందజేసి ఆశీర్వదించారు. ఆలయ అధికారులు,పాలక మండలి సభ్యులు అమ్మవారి జ్ఞాపిక,శాలువాతో మంత్రిని సత్కరించారు. అమ్మ వారి దర్శనానికి వచ్చిన పలువురు తెలుగు రాష్ట్రాల భక్తులు మంత్రితో సెల్ఫీలు,ఫోటోలు దిగేందుకు ఆసక్తి కనబరిచారు. వారికి అభివాదం చేస్తూ మంత్రి ముందుకు సాగారు. తాను అమ్మవారిని అత్యంత ఆరాధిస్తాననీ,రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని కనకదుర్గ అమ్మవారిని ప్రార్థించినట్లు మంత్రి పేర్కొన్నారు. మంత్రి వెంట ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ నిరంజన్ రెడ్డి, పలువురు స్థానిక నేతలు ఉన్నారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఘనంగా మేరు కులస్తుల (దర్జీ) టైలర్స్ డే

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి28:-

రంగారెడ్డి జిల్లా, మేరు కులస్తుల సమక్షంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ కి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఫిబ్రవరి 28నా టైలర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం సిఐ. మహేందర్ రెడ్డి, ఎస్ ఐ. చందర్ సింగ్, హాజరై మేరు కుల దైవం గురువు శంకర్ దాసమయ్యకు పూజా కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ. దర్జీల చేతుల్లో మన అందం మన ఆత్మవిశ్వాసం దాగి ఉందని వారి కష్టం పట్టుదల వల్లే మన దుస్తులు ప్రత్యేకంగా కనిపిస్తాయని రెడి మెంట్ దుస్తులు మార్కెట్లో వచ్చినప్పటినుండి దర్జీలకు పని లేకుండా పోయిందని వారి బ్రతుకులు దీనంగా మారాయని తెలిపారు. అలాగే మేరు బంధువులు మాట్లాడుతూ. బట్టలు కుట్టడం మా కులవృత్తి అయినప్పటికీ బ్రతుకులు ఇబ్బందిగా మారాయని బట్టలు కుట్టిపిచ్చుకోవడానికి ఎవరు రావట్లేదని పూర్వం టైలరింగ్ పనిచేసే వారికి అన్నం తినడానికి కూడా తీరిక ఉండేది కాదని దసరా పండుగ వస్తే రెండు నెలలు పనిలో నిమగ్నం అయ్యే





వాళ్ళమని అలాగే పెళ్లిళ్లకు కూడా తీరిక ఉండేది కాదని ఇప్పుడు పండుగలు వచ్చిన పెళ్లిళ్లు వచ్చిన కుట్టడానికి చేతినిండా పనిలేక దర్జీలు కుటుంబాన్ని పోషించుకోవడానికి కూడా భారంగా ఉందని 50 ఏళ్లు దాటితే కంటిచూపు కోల్పోవడం నడుము నొప్పులు కాళ్ల నొప్పులు అనేక రకాల వ్యాధులకు గురవుతున్నామని ప్రభుత్వం దర్జీ లను గుర్తించి అసరా పథకాలు అమలు చేయాలని 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్లు ఇవ్వాలని తెలిపారు. అలాగే దర్జీ కులస్తులందరికీ టైలర్స్ డే శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిఐ. మహేందర్ రెడ్డి, ఎస్ ఐ. చందర్ సింగ్, జి విఠలయ్య, టి.శంకరయ్య, ఆర్. కుమార్, ఎం. బసప్ప, ఆర్. సురేష్, పి. నాగరాజు, జి. అశోక్, ఎం. నాగేశ్వర్, కె. వెంకటేష్, టి.అనిల్, జి. కృష్ణ, జి.శ్రీధర్, జి.వెంకటేష్, పి. నరేందర్, ఎం. వరుణ్, టైలర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

# జాతీయస్థాయి వర్క్‌షాప్ విజయవంతం







(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి28:- ఇబ్రహీంపట్నం AI,100k జాతీయ స్థాయి వర్క్‌షాప్ ను విజయవంతంగా నిర్వహించిన గురు నానక్ విద్య సంస్థలు: గురు నానక్ ఇన్స్టిట్యూషన్స్ టెక్నికల్ క్యాంపస్ (GNITC) లో కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో IDEAFUSION జాతీయ స్థాయి మహా ఐడియాథాన్‌తో పాటు ∵ా× 100ఖ వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించబడింది. దేశవ్యాప్తంగా 82 జట్లు, మొత్తం 246 మంది ప్రతిభావంతులైన విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 30 జట్లు తుది దశకు ఎంపికయ్యాయి. ఈ పోటీలకు మొత్తం బహుమతి మొత్తం ?30,000/–గా నిర్ణయించబడింది. న్యాయనిర్ణేతలుగా డా. కళ్యాణ్ కుమార్ సర్వేపల్లి (ప్రిన్సిపల్ కన్సల్టెంట్, ఇన్ఫోసిస్) మరియు డా. ఎం. దత్తాత్రేయ (సీఈఓ �డ డైరెక్టర్, డీకోడ్ సాఫ్ట్ టెక్ సొల్యూషన్స్) పాల్గొని అంతర్గత న్యాయనిర్ణేతలతో కలిసి వారు విద్యార్థుల వినూత్న ఆలోచనలను సాధ్యత, విస్తరణ సామర్థ్యం, పరిశ్రమకు అనుసంధానం మరియు సాంకేతిక లోతు వంటి ప్రమాణాల ఆధారంగా మూల్యాంకనం చేశారు. అకాడమిక్ జ్యూరీ సభ్యులు: డా. వి. సుబ్రహ్మణ్యం -- అసోసియేట్ ప్రొఫెసర్ �డ హెచ్‌ఓడి--ఐటి (GNIT)డా. చి. సుబ్బ లక్ష్మి -- ప్రొఫెసర్ �డ హెచ్‌ఓడి--సీఎస్‌డీఎస్‌డా. ఎం.వి.ఎ. నాయుడు -- అసోసియేట్ ప్రొఫెసర్, సిఎస్‌ఈ డా. ఎం.డి. సిరాజుల్ హక్--అసిస్టెంట్ ప్రొఫెసర్, సిఎస్‌ఈ వ్యవహరించారు. విజేతలుగా : టీమ్ జఖూజుమీా -- సీవీఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, హైదరాబాద్, తెలంగాణ1వ రన్నర్-అప్: టీమ్ -- బళ్లారి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, బళ్లారి, కర్ణాటక

2వ రన్నర్-అప్: టీమ్ జీఎఄ -- పీడీఏ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, కలబురిగి, కర్ణాటక ను స్పెషల్ జ్యూరీ ఎంపిక చేసింది. ∵ా× 100ఖ వర్క్‌షాప్‌కు 1,000 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యి కృత్రిమ మేధస్సులో ఉద్భవిస్తున్న తాజా ధోరణులు మరియు వాస్తవ జీవన అన్వయాలపై ఈ వర్క్‌షాప్ లో అధ్యయనం చేసారు. ∵ా× రంగంలో ఉన్న ఆధునిక సాంకేతికతలు మరియు ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు విలువైన అవగాహన కల్పించిడం జరిగింది. ఈ కార్యక్రమం గురునానక్ విద్య సంస్థల వైస్ చైర్మన్ మరియు గురు నానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ మరియు మేనేజింగ్ డైరెక్టర్ మరియు గురు నానక్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. హెచ్.ఎస్. సైనీ నిరంతర ప్రోత్సాహంతో విజయవంతంగా నిర్వహించబడిందని నిర్వాహకులు వారికి ధన్యవాదాలు తెలియచేసారు. డైరెక్టర్ డా. ఎస్. శ్రీనాథ రెడ్డి, అసోసియేట్ డైరెక్టర్ డా. రిషి సయాల్, సిఎస్ఐ చైర్‌పర్సన్ డా. గీతా త్రిపాఠి (హెచ్‌ఓడి సిఎస్‌ఈ-1), హెచ్‌ఓడి సిఎస్‌ఈ-2 డా. రవీంద్ర చంగాల, సిఎస్ఐ ఎంసి సభ్యురాలు శ్రీమతి రాజశ్రీ సుత్రావే, సిఎస్ఐ కోఆర్డినేటర్లు శ్రీమతి బి. హైమా, శ్రీ అభయ్ టొప్పో, ఈవెంట్ కోఆర్డినేటర్ శ్రీమతి జి. స్వప్న ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆహార భద్రతా చట్టం పకడ్బందీగా అమలు చేయాలి





(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి28:- రంగారెడ్డి జిల్లా ఆహార భద్రత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్, హయత్ నగర్ మండలంలో క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా చౌక ధర దుకాణాలను, అంగన్వాడి కేంద్రాన్ని, విక్టోరియా మెమోరియల్ రెసిడెన్షియల్ హాస్టల్, స్కూల్, వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ ను కమిషన్ సభ్యులు ఆనంద్, శారద, భారతి, జ్యోతిలతో కలిసి రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ జాతీయ ఆహార భద్రతా చట్టం - 2013 అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, అంగన్వాడీలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రణాళిక బద్ధంగా మెనూ ను రూపొందించి ందని, దానికి అనుగుణంగా మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ఆహార భద్రత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులందరికీ చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. లబ్ధిదారులకు చట్టబద్ధమైన హక్కులు అమలు చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, బరువు తక్కువ ఉన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలకు కోడిగుడ్లు, పోషకాహారం కచ్చితంగా అందించాలని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు. స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాల రిజిస్టర్లు, కేటాయింపు ఉత్తర్వులు, ఈ-పోస్ లావాదేవీలను పరిశీలించారు. లబ్దిదారులకు బియ్యం సకాలంలో అందుతున్నాయా, అక్రమాలు జరుగుతున్నాయా అనే అంశాలపై వివరాలు తీసుకున్నారు. ఐసిడిఎస్, పీఎం పోషణ పథకాల అమలు, పోషకాహార సరఫరా నాణ్యత, ప్రసూతి ప్రయోజన పథకం అమలు, ఎన్ఎఫ్ఎస్ఏ కిం ద అర్హ కుటుంబాల గుర్తింపు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పనితీ రు, సామాజి క తనిఖీలు, విజిలెన్స్ కమిటీల పనితీరు, గోదాముల పరిస్థితి, నాణ్యత సంరక్షణ చర్యలపై చర్చించారు. నాణ్యమైన ఆహార ధాన్యాలు పార దర్శకంగా, సకాలంలో లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల, విద్యార్థుల సమస్యలను తెలిపేందుకు పాఠశాల, చౌక ధర దుకాణాల ఆవరణలో అధికారుల ఫోన్ నెంబర్లతో కూడిన ఫిర్యాదు పట్టికను అమర్చాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీలలో పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలకు పోషకాహారాన్ని అందించాలని చైర్మన్ సూచించారు. ఎప్పటికప్పుడు రేషన్ నిల్వలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అదేవిధంగా సరుకులపై గడువు తేదీని పరిశీలించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కమిషన్ చైర్మన్ పర్యటనలో ఆర్డీఓలు అనంత్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, డిఇఓ సుసిందర్ రావు, డీఎంహెచ్ఓ లలితా దేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత, జిల్లా మేనేజర్ హరీష్, సంక్షేమ శాఖ అధికారులు రామారావు, రామేశ్వరి దేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం





హైదరాబాద్, ఫిబ్రవరి 28:

శ్రీ చైతన్య పాఠశాల బర్కత్‌పురా బ్రాంచ్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా "సైన్స్ ఫెయిర్ -- 2026"ను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సంవత్సరపు థీమ్ "బ్రెయిన్ వేవ్ -- థింక్, క్రియేట్, ఇన్నోవేట్" గా నిర్ణయించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ లో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ గ్రూప్ డైరెక్టర్‌గా సేవలందించిన ఎం. సత్యనారాయణ హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమానికి ఏజీఎం మొఘుల్ నూర్ మహమ్మద్ అలీ, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఆకుల మాధవి దేవి, డీన్ గాయత్రి, ప్రైమరీ ఇన్‌చార్జ్ సబిత, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ మాలతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. విద్యార్థులు రూపొందించిన సైన్స్ నమూనాలను ముఖ్య అతిథి పరిశీలించి అభినందించారు. విద్యార్థులు విజ్ఞాన శాస్త్రం, పర్యావరణ పరిరక్షణ, అంతరిక్ష సాంకేతికత, పునరుత్పాదక శక్తి వంటి విభిన్న అంశాలపై వినూత్న ప్రదర్శనలు నిర్వహించారు. ముఖ్య అతిథి ఎం. సత్యనారాయణ తన ప్రసంగంలో మాట్లాడుతూ.. "విజ్ఞానం దేశ అభివృద్ధికి మూలస్తంభం. విద్యార్థులు సృజనాత్మకతతో ఆలోచించి, పరిశోధనా దృక్పథంతో ముందుకు సాగాలి" అని పేర్కొన్నారు. ఏజీఎం మొఘుల్ నూర్ మహమ్మద్ అలీ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఆలోచనా శక్తి మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని తెలిపారు. జోనల్ కో ఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పాఠ్యపుస్తక జ్ఞానాన్ని ప్రాయోగికంగా అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబరిచిన విజేత విద్యార్థులను ముఖ్య అతిథి ఎం. సత్యనారాయణ మోమెంటోలు అందజేసి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుల మాధవి దేవి, డీన్ గాయత్రి, ఇన్‌చార్జ్‌లు, ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. ఈ సైన్స్ ఫెయిర్ విద్యార్థుల్లో విజ్ఞానాసక్తిని పెంపొందించి, భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ప్రేరణనిచ్చింది.

# బాణాసంచా పేలుడు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం ఇవ్వాలి

**క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలతో పాటు రూ.50 లక్షలు పరిహారం అందించాలి**

**యాజమాన్యంపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి**

**రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు డా. పిట్టా వరప్రసాద్ డిమాండ్**

**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి కాకినాడ**

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం--మేడపాడు గ్రామాల మధ్య పంట పొలాల్లో అడబాల నాని ఏర్పాటు చేసిన "సూర్య శ్రీ ఫైర్ వర్క్స్"లో శనివారం మధ్యాహ్నం జరిగిన విషాదకర పేలుడు ప్రమాదంలో అమాయక కార్మికులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసిందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు డా. పిట్టా వరప్రసాద్ తెలిపారు. ఈ ప్రమాదంలో మరణించిన ప్రతి కుటుంబానికి తక్షణమే రూ.1 కోటి పరిహారం ప్రకటించి, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే తీవ్ర గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు ఉచితంగా అందించి, ప్రతి బాధితుడికి రూ.50 లక్షలు పరిహారం చెల్లించాలని కోరారు. అనుమతులు, భద్రతా ప్రమాణాలు, అగ్ని ప్రమాద నియంత్రణ చర్యలు ఏమాత్రం పాటించకుండా పంట పొలాల మధ్య ఇలాంటి ప్రమాదకర ఫైర్ వర్క్స్ యూనిట్లు నడపడం ఘోర నిర్లక్ష్యం అని ఆయన మండిపడ్డారు. ఇది కేవలం నిర్లక్ష్యం మాత్రమే కాకుండా, కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టిన చర్యగా భావించాల్సి వస్తుందని పేర్కొన్నారు. అందువల్ల ఈ ఘటనకు బాధ్యులైన యాజమాన్యంపై కేవలం నిర్లక్ష్యానికి సంబంధించిన కేసులు కాకుండా, హత్యాయత్నం (అట్టం టు మర్డర్ ) కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా అనధికార, భద్రతా ప్రమాణాలు లేని ఫైర్ వర్క్స్ యూనిట్లను పూర్తిగా రద్దు చేసి, రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి దర్యాప్తు కమిటీ నియమించి, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డా. పిట్టా వరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబాలకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.

# టిజిఓ రంగారెడ్డి జిల్లా అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**- టిజిఓ సెంట్రల్ అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరు శ్రీనివాసరావు, శ్యామ్.**




(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి28:- రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం మహిళా విభాగం చైర్ పర్సన్ రేవతి ఆధ్వర్యంలో టి జి ఓ ఎస్' భవన్ లో రంగారెడ్డి జిల్లా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఉత్సవాల పోస్టర్ ను ౦+ూ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ శ్యామ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ రామారావు,కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి,మహిళా విభాగం రాష్ట్ర కోశాధికారి శాంతి, శిరీష, నరహరి, షౌకత్ మొదలగు వారు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి28:- రంగారెడ్డి జిల్లా మంచాల మండలం అస్మత్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో శాంతాను గూడెం లో సీఎం రిలీఫ్ పండు చెక్కు పంపిణీ కార్యక్రమం జరిగింది. పేదల ఆరోగ్య సమస్యల సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని సర్పంచ్ మంథని శివ యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంథని వెంకటేష్ పేర్కొన్నారు. పొలమోని సురేష్ తనయుడ మిట్టి వైద్యం సహాయం కోసం మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో 60 వేల రూపాయలు చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంథని వెంకటేష్ యాదవ్ సర్పంచ్ శివ యాదవ్ అందించడం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు మాజీ సర్పంచ్ బోల జగన్ గంట శంకరయ్య మాదం ప్రభాకర్ మాదం యాదయ్య మంథని పర్వతాలు కాళ్ల అర్జున్ మంథని లింగస్వామి పొలమోని శేఖర్ నాని రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని హైదరాబాద్‌ని కుప్పకూల్చింది కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డినే



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి28:- రెండు సంవత్సరాల కాలంలో అన్ని రంగాల్లో హైదరాబాద్‌ని దెబ్బ కొట్టింది. రేవంత్ రెడ్డి అవినీతి, అక్రమాలు, స్కామ్‌ల వల్లనే హైదరాబాద్‌కి ఈ పరిస్థితి దాపురించిందిపారిశుధ్యం నుంచి ప్రజా రవాణా దాకా అన్ని రంగాల్లో ప్రజలకు తీవ్ర



ఇబ్బందులు ఎదురవుతున్నాయి పారిశ్రామిక ప్రగతి నుంచి వ్యాపార వాణిజ్యాలు అన్నీ నగరంలో క్షీణించాయి. మేము అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర రాజధానిని అంతర్జాతీయ మెట్రో నగరంగా తీర్చిదిద్దాము. కేవలం ఇక్కడి ప్రజలు ఓట్లు వేయలేదన్న ఏకైక కక్షతో, కోపంతో హైదరాబాద్‌కి ఈ దుస్థితి రేవంత్ రెడ్డి తీసుకువచ్చాడు. ఉన్న నగరాన్ని వదిలిపెట్టి తన రియల్ ఎస్టేట్ కోసం ఫోర్త్ సిటీని, ఫ్యూచర్ సిటీని రేవంత్ రెడ్డి ప్రమోట్ చేస్తున్నాడు. హైదరాబాద్ నగర ప్రజల ఆకాంశలను, ప్రభుత్వ పక్షపాత వైఖరిని అన్ని విధాలా ఎండగడతాం. ఈరోజు హైదరాబాద్ పార్టీ నేతలతో కేటీఆర్ సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.

# శారదా పీఠానికి కేటాయించిన భూమిని పీఠానికే కొనసాగించాలి సీఎం



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి28:- హైదరాబాద్ కోకాపేటలో శారదా పీఠానికి కేటాయించిన భూమిని పీఠానికే కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, అధికారులను ఆదేశించారు. పీఠం భూములు జల మండలికి కేటాయించిన నేపథ్యంలో అక్కడ సాగుతున్న నిర్మాణ పనుల విషయాలను పీఠం ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ అంశంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. కోకాపేట భూముల్లో పీఠం ఆధ్వర్యంలో వివిధ నిర్మాణాల తాజా స్థితిని తెలుసుకున్నారు. పీఠం భూములను జలమండలికి కేటాయించే సమయంలో నిర్మాణాల స్థితిని తెలియజేయకపోవడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జల మండలికి కేటాయింపులు రద్దు చేసి శారదా పీఠానికే ఆ భూములు కొనసాగించాలని ఆదేశించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని కలిసి నిర్మాణాలు, ఇతర పరిస్థితులను వివరించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, పీఠం ప్రతినిధులకు సూచించారు.

RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

తెలుగు దిన పత్రిక

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న షాషబుద్దీన్ ఖాన్



**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. 5వ వార్డు మెంబర్ షాషబుద్దీన్ ఖాన్ మాట్లాడుతూ... వార్డు సభ్యులకు మాట ఇచ్చిన ప్రకారంగా సొంత ఖర్చులతో వార్డులో ప్రతి గల్లీలో ఐపి సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలియజేశారు.. 5వ వార్డుకు సంబంధించి ఎవరికి ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తేవాలని తెలియజేశారు తమ దృష్టికి వచ్చిన వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందిని పంపించి డ్రైనేజీ సమస్యలు కానీ లైటింగ్ సమస్యలు కానీ ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు వార్డు సభ్యులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు మరియు సొంత ఖర్చులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు వార్డు సభ్యులందరూ షాహబుద్దీన్ ఖాన్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వార్డు సభ్యులు కోరారు.

## తక్కువ ఖర్చుతో వాయు శుద్ధీకరణ నమూనా...
## భాష్యం బ్లూమ్స్ విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు



- 8వ తరగతి విద్యార్థి భరత్ డ స్టీఫెన్ విరాట్



**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి** నాగోల్ భాష్యం బ్లూమ్స్ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి సెక్షన్--బి విద్యార్థి భరత్ డ స్టీఫెన్ విరాట్ సైన్స్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఫ్యాక్టరీల వాయు శుద్ధీకరణ నమూనా ను రూపొందించి ప్రశంసలు అందుకున్నాడు.పరిశ్రమల వల్ల పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు సరళమైన,తక్కువ ఖర్చుతో కూడిన నమూనాను ఆయన తయారు చేశారు.ఈ నమూనాలో పత్తి,ఇసుక,చార్కోల్ పొరల ద్వారా కాలుష్య గాలిని శుద్ధి చేసే విధానాన్ని ప్రదర్శించారు.ఫ్యాన్ సహాయంతో కాలుష్య గాలిని లోపలికి లాగి,ఫిల్టర్ ద్వారా శుభ్రపరిచి బయటకు విడుదల చేసే విధానాన్ని వివరించారు.భరత్ డ స్టీఫెన్ విరాట్ రూపొందించిన ఈ ప్రాజెక్ట్ పరిశ్రమలలో అమలు చేసే వాస్తవ శుద్ధీకరణ విధానాలపై అవగాహన పెంచేలా ఉంది.పర్యావరణ పరిరక్షణకు యువత ముందుకు రావాల్సిన అవసరాన్ని ఈ ప్రాజెక్ట్ స్పష్టం చేస్తోంది.పాఠశాల డీన్ అర్చన,హర్ష సోలంకి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు భరత్ డ స్టీఫెన్ విరాట్ ను అభినందిస్తూ,భవిష్యత్తులో ఇలాంటి శాస్త్రీయ ఆవిష్కరణలతో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## విజ్ఞానంతోనే మానవ వికాసం



**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** విజ్ఞానంతోనే మానవ వికాసం సాధ్యమని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ఐసిఎంఆర్ మాజీ డైరెక్టర్, శాస్త్రవేత్త డాక్టర్ మహాతబ్ ఎస్. బాంజీ అన్నారు. శనివారం నారాయణగూడ లోని రాజా బహదూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాలలో భౌతిక, జీవ శాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ విజ్ఞాన దినోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ అభివృద్ధితో పోషకాహార భద్రత కీలకమని అన్నారు. మహిళలను శాస్త్ర, సాంకేతిక రంగంలో శక్తివంతం చేయడం ద్వారా ప్రజారోగ్యం, జాతీయ పురోగతి బలోపేతం అవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ న్యూఢిల్లీ ప్రొఫెసర్ దీపక్ కుమార్, ఆక్సిజెంటా ఫార్మా సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎ.వీరారెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్, డాక్టర్ జె.అచ్యుతదేవి, సెక్రెటరీ ప్రొఫెసర్ సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ పి.నందాదేవి, డాక్టర్ ఎ. రజని, డాక్టర్ వి.జీవనజ్యోతి, డాక్టర్ టి. వంశీమోహన, స్వేతా శ్రీవాస్తవ, బి.శ్రీలత, డాక్టర్ ఎ.సిహెచ్ ప్రద్యూత, తదితరులు పాల్గొన్నారు.

# సౌదీ అరేబియాలో మరణించిన వారి కుటుంబాలకి పరిహారం అందజేత





**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి28:-** సౌదీ అరేబియా మదీనా సమీపంలో బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, చేతుల మీదుగా పరిహారం అందించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి వారికి చెక్కులను అందించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అందుకే అందర్నీ సచివాలయానికి పిలిచి పరిహారం అందించామని చెప్పారు. ఈ ప్రభుత్వం మీది. ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అండగా ఉంటామని ముఖ్యమంత్రి బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. ప్రమాదం జరిగినట్లు తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకు పంపామని గుర్తుచేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు తక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనా పంపించామన్నారు. అక్కడి భారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నుతుల్ బఖీలో చేయించిన విషయాలను గుర్తుచేశారు. నవంబర్ 17, 2025 న మదీనా సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాలకు రూ. 5 లక్షలు చొప్పున, గాయపడిన ఒకరి కుటుంబానికి రూ. 3 లక్షల పరిహారం అందించారు. దేశం బయట జరిగే ప్రమాదాల్లో మృతిచెందిన వారికి ప్రభుత్వాలు పరిహారం చెల్లించే విధానం లేనప్పటికీ, ప్రభుత్వం మానవతా దృక్పథంతో సహాయం అందించాలని నిర్ణయం తీసుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ఇటీవల నాంపల్లి అగ్నిప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు పరిహారం చెల్లించామన్నారు. ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009 సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకు పంపుతున్నానని చెప్పారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మత పెద్దలకే అప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హజ్ కమిటీ ఛైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ ఫహీం ఖురేషి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలో అయిన తప్పులను సరిచేస్తున్నాం

**పట్టా భూములు 22 ఏ జాబితాలో చూపితే సరిచేస్తాం**

**ప్రభుత్వ భూములను నాడు లే- అవుట్లు చేసి అమ్మారు**

**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి**
ప్రజాపాలనలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.మహేశ్వరం, కందుకూరు మండలాలు సహా కోర్ ( ఓ ఆర్ ఆర్ - కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)లో పట్టా భూములు సైతం నిషేధిత జాబితాలో చేర్చారని కేఎల్ఆర్ దృష్టికి రైతులు తెచ్చారు.దీనిపై స్పందించిన లక్ష్మారెడ్డి... పట్టా భూముల అన్నదాతలు అధైర్యపడొద్దన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలను సరిచేస్తున్నామని చెప్పారు. నాడు బీఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్, భూదాన్, కోర్టు పరిధిలో ఉన్న భూములను సైతం ధరణి పేరుతో దోచుకుని లే-అవుట్లు చేసి అమ్ముకున్నారని కేఎల్ఆర్ మండిపడ్డారు. ఈ సమస్యను రెవెన్యూ అధికారుల దృష్టికి తెచ్చారు కిచెన్న. (ఐజిఆర్ఎస్)



(ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్) లో ఉన్న భూములు మాత్రమే 22ఏ చేర్చటం జరిగిందని తెలిపారు.
సాంకేతిక ఇబ్బందులతో పట్టా భూములు 22ఏ లో చేరితే రికార్డులను తనిఖీ చేసి వెంటనే సరిచేస్తామని రెవెన్యూశాఖ తెలిపింది. ప్రజాపాలనలో రైతులు, పేదలు, ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అండగా ఉంటామని... అన్యాయం జరగదని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.పట్టా భూములను 22ఏ, నిషేధిత జాబితాలో చేర్చితే మహేశ్వరం, కందుకూరు మండలాల రైతులు మా కార్యాలయంలో సంప్రదించాలని సిబ్బంది కోరారు. కేఎల్ఆర్ ఆదేశాల మేరకు రైతుల ఇబ్బందులను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## శ్యామల దేవి కళాశాలలో.. "అర్థ మంథనం" ఇంటర్ -కాలేజియేట్ క్విజ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28:**
శ్రీమతి ఎ. శ్యామల దేవి డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ ఆధ్వర్యంలో శనివారం బర్కత్‌పురా లోని కళాశాలలో ఆర్థిక విధానాలు, ఆర్థిక ప్రణాళిక మరియు బడ్జెట్ పరిణామాలపై విద్యార్థుల అవగాహనను పెంపొందించే లక్ష్యంతో -2026 కేంద్ర బడ్జెట్ పై ఇంటర్ -కాలేజియేట్ క్విజ్ పోటీ అయిన "అర్థ మంథనం"ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, వారు కీలకమైన బడ్జెట్ ముఖ్యాంశాలు మరియు జాతీయ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రశంసనీయమైన అవగాహనను ప్రదర్శించారు.ఈ క్విజ్‌ను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్‌లోని బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధిపతి డాక్టర్ ఆర్. రాఘవేంద్రరావు నిర్వహించారు. విశ్లేషణాత్మక ఆలోచన, జట్టుకృషి మరియు



సమాచార చర్చను ప్రోత్సహించే ఇంటరాక్టివ్ రౌండ్ల ద్వారా పాల్గొనేవారిని నిమగ్నం చేశారు.
శ్రీమతి బి. లావణ్య కుమారి, ప్రిన్సిపాల్ ఈ చొరవను అభినం దించారు. బాధ్యతాయుతమైన పౌరులను రూపొందించడంలో విద్యార్థులలో ఆర్థిక అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విజేతలకు బహుమతులు మరియు సర్టిఫికెట్లు అందజేశారు, మరియు పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లతో వారు చురుకుగా పాల్గొన్నందుకు ప్రశంసలు లభించాయి. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డి. వసుంధర, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ దీపా నాయక్, శిరీష, ఇతర అధ్యాపక సభ్యులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

## విస్తృత అవకాశాలుగల కోర్సు 'కామర్స్'

**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** నేటి పారిశ్రామిక ప్రపంచంలో సరళీకృత ఆర్థిక విధానాల ద్వారా 'కామర్స్' విస్తృత అవకాశాలు గల రంగంగా ప్రాధాన్యతను సంతరించుకుందని ఉస్మానియా యూనివర్సిటి కామర్స్ విభాగం డీన్ ప్రొఫెసర్, డాక్టర్ కె. క్రిష్ణ చైతన్య అన్నారు. నారాయణగూడ లోని జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శనివారం కామర్జియా పేరుతో నిర్వహించిన కామర్స్ ఫెస్ట్ -2026 ను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆధునిక వాణిజ్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పుల గురించి విద్యార్థులు తయారు చేసి, ప్రదర్శించిన వివిధ నమూనాలు, ప్రాజెక్టులను తిలకించి, విద్యార్థులను ఆయా ప్రాజెక్టుల గురించి ప్రశ్నించి, పలు సూచనాలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. కామర్స్ విద్యార్థులు తమ నైపుణ్యతను ప్రదర్శించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆయన సూచించారు. నేటి ఆధునిక కాలంలో కామర్స్ కోర్సులకు మంచి గుర్తింపు ఉందని, విద్యార్థులు కష్టపడి చదివి, విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కొదువ లేదు అని తెలిపారు.
కళాశాల చైర్మన్ డాక్టర్ ఓ. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ కాలేజీ నాణ్యమైన విద్యకు, విద్యార్థుల ప్రగతికి ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. ప్రిన్సిపాల్ జోసెఫిన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరగతులకు హాజరు అయి రాబోయే పరీక్షల్లో మెరిట్ సాధించి, ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలని సూచించారు. కళాశాల సెక్రటరీ శశికిరణ్ రెడ్డి మాట్లాడుతూ కాలేజీ లో



విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన తరగతులకు తప్పకుండా హాజరు కావాలని, ఉద్యోగ నియామకాల కోసం చాలా బహుళ జాతీయ కంపెనీలు తమ కాలేజీకి రాబోతున్నాయని తెలిపారు.వైస్ ప్రిన్సిపల్ మధుసూదన్ ప్రసంగిస్తూ విద్యార్థులు వాణిజ్య రంగంలో వస్తున్న మార్పులను గమనించి, పరిశ్రమకు సంబంధించిన ఆధునిక అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. భారత్ దర్శన్ పేరిట పలు రాష్ట్రాల సాంస్కృతిక, వాణిజ్య ప్రాముఖ్యతను తెలియ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రాముఖ్యతను తెలియ చేస్తూ బి. కాం తృతీయ సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన పార్లమెంట్ సమావేశం ప్రదర్శన ఆహుతులను మంత్ర ముగ్ధులను హైచేసింది.ఈ కార్యక్రమంలో కళాశాల బిఎస్.సి ఇంచార్జి సంతోష్ రెడ్డి, అధ్యాపక బృందం, అడ్మిన్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

తెలుగు దిన పత్రిక

## వాహనదారులకు అలర్ట్.. కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** నగరంలోని అత్యంత రద్దీ ప్రాంత మైన జూబ్లీహిల్స్, బంజారా హిల్స్ కూడళ్ల వద్ద ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కేబీఆర్ పార్క్ చుట్టూ ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఏడు ఫ్లైఓవర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణ పనులకు శుక్రవారం ముగ్గా జంక్షన్ వద్ద భూమి పూజ నిర్వహించారు. ఈ భారీ నిర్మాణ పనుల నేపథ్యంలో (శనివారం) నుంచి ఆ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు (ఙఞుటటఅఎ తీవర్‌తీఅవ్‌ఱశీఅం) అమలులోకి వచ్చాయి. ఇప్పటికే వాహనదారులకు పలు సూచనలు చేశారు ట్రాఫిక్ పోలీసులు. ముఖ్యమైన ట్రాఫిక్ మళ్లింపులు ఇవే:భారీ మౌలిక సదుపాయాల కల్పన జరుగుతున్న సమయంలో సామాన్య ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బందీ ప్రణాళికను సిద్ధం చేశారు. ముఖ్యంగా సాగర్ సొసైటీ, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, కేబీఆర్ పార్క్ ఎంట్రన్స్ (గేట్-1), ముగ్ధా జంక్షన్ మార్గాల్లో



ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. బంజారాహిల్స్ రోడ్ నెం. 1 నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళ్లేవారు.. రోడ్ నెం. 10 క్యాన్సర్ హాస్పిటల్ అగ్రసేన్ ఐలాండ్ భారతీయ విద్యా భవన్ మీదుగా వెళ్లాలి. మాసబ్ ట్యాంక్ నుంచి కేబీఆర్ పార్క్, జూబ్లీహిల్స్ వైపు వెళ్లేవారు విరించి హాస్పిటల్ రోడ్ 12 జంక్షన్ వద్ద ఎడమవైపు తిరిగి అగ్రసేన్ ఐలాండ్ ద్వారా వెళ్లాలి. నుంచి శ్రీనగర్ కాలనీ, సాగర్ సొసైటీ, ఇందిరానగర్, లేబర్ అడ్డా మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్‌కు వెళ్లాలి. జూబ్లీహిల్స్ రోడ్ నెం 36/45 నుంచి చీఖీజూ వైపు వెళ్లే వాహనాలు ఇందిరానగర్, శ్రీరామ్ నగర్ కాలనీ మీదుగా వెళ్లాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. నిర్మాణ పనుల కారణంగా ప్రయాణ సమయం పెరిగే అవకాశం ఉన్నందున వాహనదారులు సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు కోరుతున్నారు. రద్దీ సమయాల్లో ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## గాదె ఇన్నయ్య తండ్రి మృతి



**వరంగల్, ఫిబ్రవరి 28:** సామాజిక ఉద్యమకారుడు, మావోయిస్టు పార్టీ మాజీ నేత గాదె ఇన్నయ్య ఇంట వరుసగా విషాదాలు చోటు చేసుకొంటున్నాయి. శనివారం ఉదయం 6.00 గంటలకు ఇన్నయ్య తండ్రి గాదె సోలోమాన్ రెడ్డి కన్నుమూశారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. మంచానికే పరిమితమైన ఆయన.. ఈ రోజు ఉదయం జనగామ జిల్లా జాఫర్‌గఢ్ మండలం సాగరంలోని గాదె ఇన్నయ్య నివాసంలో మరణించారు. ఈ ఏడాది జనవరి 15వ తేదీన గాదె ఇన్నయ్య తల్లి థెరిసమ్మ మరణించిన విషయం విదితమే. తల్లి మరణం నుంచి ఆయన తేరుకోక మునుపే.. తండ్రి మృతితో గాదె ఇన్నయ్య ఇంట విషాదం నెలకొంది. చట్టం కింద గాదె ఇన్నయ్య అరెస్టయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. తండ్రి మరణించడంతో.. గాదె ఇన్నయ్యను సాగరంకు తీసుకు వెళ్లేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రోజే సోలోమాన్ రెడ్డి అంత్యక్రియలు నిర్వహిస్తమని ఇన్నయ్య కుటుంబ సభ్యులు వెల్లడించారు. గతేడాది జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేతలు పలువురు మరణించారు. వారిలో కొందరి స్వస్థలం ఉమ్మడి వరంగల్ జిల్లా. మావోయిస్ట్ అగ్రనేతల అంత్యక్రియలు సందర్భంగా గాదె ఇన్నయ్య పలు వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో జాతీయ ఖసంస్థ ఇన్నయ్యను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. ఆ తర్వాత ఆయన్ని అరెస్ట్ చేసి హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలుకు తరలించారు. జఫర్‌గఢ్ మండలం రేగడి తండా గ్రామ పంచాయతీ పరిధిలో మా ఇల్లు ప్రజాదరణ పేరుతో ఒక ఆశ్రమాన్ని గాదె ఇన్నయ్య నిర్వహిస్తున్నారు. దాదాపు 200 మంది విద్యార్థులు ఆ ఆశ్రమంలో ఉచిత విద్యను పొందుతున్నారు.

## నన్ను చంపేందుకు ప్రయత్నం చేశారు.. మంత్రి వాకిటి శ్రీహరి సంచలన కామెంట్స్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** కట్టంగూర్, ఫిబ్రవరి 28 : పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కట్టంగూర్ సర్పంచ్ ముక్కామల శ్యామలా శేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో శనివారం రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని పురష్కరించుకుని గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రక్షణ కల్పించే చట్టాలున్నాయని, వాటి గురించి అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమన్నారు. బాల్య వివాహాలు సమాజానికి ముప్పని, చిన్నారుల భవిష్యత్ ను నాశనం చేసే దురాచారాన్ని పూర్తిగా నిర్మూలించాలన్నారు. పౌర హక్కులకు భంగం కలిగించడం నేరమని ప్రతి ఒక్కరు ఇతరుల హక్కులలో జోక్యం చేసుకోవద్దన్నారు. కాలనీలో తాగునీరు. రహదారులు, విద్యుత్ సంక్షేమ పథకాల అమలు వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ కార్యాలయ జూనియర్ సహాయకులు భాగ్యలక్ష్మి, జీపీఓ అల్లావుద్దీన్, వార్డు సభ్యులు మైనం ఉమా అంబేద్కర్, కాలనీ వాసులు పాల్గొన్నారు. తెలంగాణ పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సంచలన కామెంట్స్ చేశారు. తనను చంపేందుకు ప్రత్యర్థులు కుట్రలు చేశారని హాట్ కామెంట్స్ చేశారు. వారి తాటాకు చప్పుళ్లకు తాను బయపడే ప్రసక్తి లేదని అన్నారు. మక్తల్ నియోజకవర్గం ఉట్కూర్ మండలం పులిమామిడి గ్రామంలో శుక్రవారం (ఫిబ్రవరి 27) పర్యటించిన మంత్రి శ్రీహరి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో రూ. 3.25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ శంకుస్థాపన చేశారు. కొందరు తాను చేస్తున్న అభివృద్ధి తట్టుకోలేక అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. టెండర్లకు వెళ్లిన పనులను కూడా మధ్యలో ఆపివేయిస్తూ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఫైరయ్యారు. మన ప్రాంత భవిష్యత్తు కోసం కృషి చేయకపోతే ఈ భూమ్మీద బతికి దండగా అని వ్యాఖ్యనించారు. గొప్పగా బతకడం అంటే జల్సాలు చేయడం కాదు అని చెప్పుకొచ్చారు. తనపై తీవ్ర విమర్శలు చేస్తున్నారని.. అయినా సరే ప్రజల అండదండలు ఉన్నంతవరకు ఎవరికి భయపడబోనని వెల్లడించారు. 'అడుగడుగునా ఇబ్బందులు

## శారదా పీఠం భూములు హరీశ్ రావు ఆరోపణలు.. ప్రభుత్వం రియాక్షన్



**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** కోకాపేట్ నియోపోలిస్‌లోని శారదా పీఠం భూముల వ్యవహారంలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపణలు సంధించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. హరీశ్ రావు వ్యాఖ్యలపై ప్రభుత్వం శనివారం క్లారిటీ ఇచ్చింది. నియోపోలిస్‌లో జలమండలికి అదనంగా 3.95 ఎకరాల భూమి కేటాయింపు చేసినట్లు వివరించింది. ఇప్పటికే ఉన్న 8.75 ఎకరాలు ఎంబీఆర్ , ఈఎల్ఎస్ఆర్‌ల నిర్మాణానికే సరిపోతాయని స్పష్టం చేసింది. ఓహెచ్‌టీ , సైట్ ఆఫీస్, మెయింటెనెన్స్ కోసం అదనపు భూమి అవసరమని జలమండలి ప్రభుత్వాన్ని అభ్యర్థించిందని గుర్తు చేసింది. ం592 మీటర్ల ఎత్తులో భూభాగం - గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు అనుకూలమని ప్రభుత్వం స్పష్టం చేసింది. పంపింగ్ అవసరం లేకుండా నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతుందని స్పష్టత ఇచ్చింది. రిజర్వాయర్‌కు గోదావరి జలాల గ్రావిటీ సరఫరా చేస్తామని వివరించారు. తద్వారా ఓల్డ్ సిటీ, షేక్‌పేట్, రెడ్ హిల్స్, మెహిదీపట్నం ప్రాంతాలకు లాభం చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది.

## అంగన్వాడీ చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్.. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అమలు


**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే కొత్త పథకాలు అమలు చేస్తోంది. తాజాగా.. తెలంగాణను పోషకలోప రహిత రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో అంగన్‌వాడీ బడుల్లో చదివే చిన్న పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు రెడీ అవుతోంది. ఈ మేరకు తెలంగాణ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కీలక ప్రకటన చేశారు. త్వరలో ప్రయోగాత్మక ప్రాజెక్టు ప్రారంభించాలని యోచిస్తున్నట్లు చెప్పారు. ఆ తర్వాత కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి తెలంగాణ వ్యాప్తంగా అమలు చేయాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. మారుమూల జిల్లాలు, ఏజెన్సీల్లోని కౌమార బాలికల్లో రక్తహీనత తగ్గించేందుకు అదనపు పోషకాహార పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ



పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు ప్రతిపాదనలు రెడీ చేయాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఈనెల 20న తెలంగాణ బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో శుక్రవారం (ఫిబ్రవరి 27) శిశు సంక్షేమశాఖ కార్యాలయంలో ఆ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, కమిషనర్ శ్రుతి ఓజాతో కలిసి బడ్జెట్ కేటాయింపులు, అమలవుతున్న పథకాలు, ఖర్చులు, చేపట్టే కార్యక్రమాలపై జిల్లా సంక్షేమశాఖ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. తెలంగాణలో కొత్తగా 2,199 అంగన్‌వాడీలకు కొత్త భవనాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అన్నారు. మిగతా భవనాలు వెంటనే పూర్తి చేయాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. సాక్ష్యం అంగన్‌వాడీలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం, ప్రీస్కూల్ విద్య, పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ములుగు జిల్లాలో ప్రయోగాత్మక ప్రాజెక్టులో భాగంగా అంగన్వాడీలకు వచ్చే చిన్నారులకు పాలు అందిస్తున్నామని చెప్పారు. బాల్యవివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు అధికారులు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో టీజీ ఫుడ్స్ ఛైర్మన్ ఫహీం, ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో విషాదం.. మనస్తాపంతో మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

**వికారాబాద్ జిలా :** ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. కష్టపడి చదివి, పోలీస్ యూనిఫామ్ వేసుకుని సమాజానికి సేవ చేయాల్సిన ఒక మహిళా కానిస్టేబుల్ అర్థాంతరంగా తనువు చాలించింది. వికారాబాద్ పట్టణంలోని గంగారం ప్రాంతంలో నివాసం ఉంటున్న దివ్య అనే మహిళా కానిస్టేబుల్, తన ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రస్తుతం ఆమె ధారూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఆత్మహత్యకు ముందు దివ్య



రాసిన సూసైడ్ లెటర్ ఇప్పుడు అందరినీ కన్నీరు పెట్టిస్తోంది. "అమ్మా నన్ను క్షమించు.. నా చావుకు ఎవరూ కారణం కాదు. కేవలం మానసిక ఒత్తిడి భరించలేకే ఈ నిర్ణయం తీసుకుంటున్నాను" అని ఆమె ఆ లేఖలో పేర్కొంది. ఆరేళ్ల క్రితం చనిపోయిన తన తండ్రిని తలచుకుంటూ.. "నాన్న ఉంటే బాగుండు అమ్మ, నాన్న లేకపోవడం వల్లే నాకు ఇన్ని కష్టాలు వచ్చాయి. నీకు భారం కాకూడదనే వెళ్లిపోతున్నాను" అని దివ్య రాసిన మాటలు ఆమె మనసులో ఉన్న బాధను తెలియజేస్తున్నాయి. దివ్య నేపథ్యం పరిశీలిస్తే, ఆమె ఎంతో కష్టపడి పైకి వచ్చినట్లు తెలుస్తోంది. 2020 బ్యాచ్‌కు చెందిన ఈమె, హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఆమె తండ్రి బసవరాజ్ కూడా గతంలో హోంగార్డుగా పనిచేసి మరణించారు. ముగ్గురు కుమార్తెలలో చిన్నమ్మాయి అయిన దివ్యకు ఎస్సై (రా×) అవ్వాలనే బలమైన కోరిక ఉండేది. కానీ, అంతలోనే ఇలాంటి దారుణమైన నిర్ణయం తీసుకోవడంతో కుటుంబ సభ్యులు, తోటి కానిస్టేబుళ్లు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎవరైనా వేధించారా లేదా కేవలం మానసిక ఒత్తిడి మాత్రమే కారణమా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

## ఖమ్మం భూదాన్ నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్లు.. రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

**ఖమ్మం :** నగర శివారులోని వెలుగుమట్ల భూదాన్ భూముల వివాదం ప్రస్తుతం తెలంగాణలో హాట్ టాఫిక్ మారింది. ఈనెల 24న రెవెన్యూ, మున్సిపల్ అధికారులు భారీ పోలీస్ బందోబస్తు మధ్య అక్కడి పేదల నిర్మాణాలను నేలమట్టం చేశారు. వందలాది ఇళ్లను జేసీబీలతో నేలమట్టం చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అవి ప్రభుత్వ భూములని కొందరు రాజకీయ నాయకులు, దళారులు పేదల నుంచి డబ్బులు తీసుకొని అక్రమంగా ఈ స్థలాలను అంటగట్టారని అధికారులు ఆరోపిస్తున్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, కనీసం సామాన్లు సర్దుకోవడానికి సమయం ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టారని బాధితులు రోదిస్తున్నారు. వారికి అండగా ప్రతిపక్షాలు నిలుస్తున్నాయి. ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఫైరవుతున్నారు. ఈ నేపథ్యంలో వినోబాభావే నగర్‌లో ఇళ్ల తొలగింపుతో గూడు కోల్పోయిన వారికి అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. ఈ మేరకు సీఎం రేవంత్, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు జిల్లా



కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో ఈ విషయంపై చర్చించారు. తొలగించిన ఇళ్ల వారీగా సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టి నివేదిక అందించాలని సీఎం ఆదేశించారు. అందులో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు వెంటనే మంజూరు చేయాలని సూచించారు. ఇక భూదాన్ యజ్ఞ బోర్డు, రెవెన్యూశాఖ విచారణలో నకిలీపత్రాలు, అక్రమ కేటాయింపులు వెలుగుచూశాయి. దీంతో పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. వెలుగుమట్లలో అక్రమ నిర్మాణాల తొలగింపుతో రూ. 250 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని స్వాధీనపరచుకున్నట్లు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వెల్లడించారు. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి ఆదేశాలతో కూల్చివేత సమయంలో చేపట్టిన పంచనామా ప్రకారం అధికారులు సర్వే చేపడుతున్నారు. ప్రస్తుతం 100 కుటుంబాల సర్వే పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ఇళ్లు కోల్పోయిన వారిలో ఖమ్మం స్థానికులు ఎంత మంది..? ఇతర జిల్లాలకు చెందిన వారు ఎందరు ఉన్నారనే లెక్కలు బయటకు తీస్తున్నారు. ఇల్లు నిర్మించుకునే స్థోమత ఉందా, వారికి ఆస్తులు ఉన్నాయా వంటి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. సర్వే పూర్తయిన వెంటనే ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాల వారీగా అర్హులను గుర్తించి వారికి ఎక్కడికక్కడ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

## పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

**కట్టంగూర్, ఫిబ్రవరి 28 :** పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కట్టంగూర్ సర్పంచ్ ముక్కామల శ్యామలా శేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో శనివారం రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని పురష్కరించుకుని గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రక్షణ కల్పించే చట్టాలున్నాయని, వాటి గురించి అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమన్నారు. బాల్య వివాహాలు సమాజానికి ముప్పని, చిన్నారుల భవిష్యత్ ను నాశనం చేసే దురాచారాన్ని పూర్తిగా నిర్మూలించాలన్నారు. పౌర హక్కులకు భంగం కలిగించడం నేరమని ప్రతి ఒక్కరు ఇతరుల హక్కులలో జోక్యం చేసుకోవద్దన్నారు. కాలనీలో తాగునీరు. రహదారులు, విద్యుత్ సంక్షేమ పథకాల అమలు వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ కార్యాలయ జూనియర్ సహాయకులు భాగ్యలక్ష్మి, జీపీఓ అల్లావుద్దీన్, వార్డు సభ్యులు మైనం ఉమా అంబేద్కర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మావోయిస్టు రహితంగా తెలంగాణ – గ్రేహౌండ్స్ ఎస్ఐబీ ఇక కనుమరుగు!

**హైదరాబాద్, ఫిబ్రవరి 28:**

రాష్ట్రంలో మావోలే లేరని చెబుతున్నప్పుడు వారికోసమే పెట్టిన వ్యవస్థల అవసరం ఏముంటుందని ఇటీవల జరిగిన ఓ హైలెవల్ మీటింగ్‌లో ప్రభుత్వం ప్రశ్నించినట్లుగా సమాచారం. మరో పక్క వామపక్ష తీవ్రవాదంపై పోరాడేందుకు ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక విభాగాలను రద్దు చేయాలని కేంద్రం అన్ని రాష్ట్రాలకు లేఖలు రాసినట్లుగా తెలుస్తోంది. గ్రే హౌండ్స్ విభాగ రూపశిల్పి వ్యాస్ : బంగాల్‌లోని నక్సల్ బరిలో పుట్టిన నక్సలైట్ ఉద్యమం ఉమ్మడి ఏపీలోని శ్రీకాకుళంలో ప్రవేశించి అనంతరం మిగతా ప్రాంతాలకు ముఖ్యంగా తెలంగాణకు విస్తరించింది. అనతి కాలంలోనే ఈ ఉద్యమం ప్రభుత్వానికే సవాలు విసిరే స్థాయికి చేరింది. గెరిల్లా దాడులతో కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న వీరిని అదే తరహాలో ఎదుర్కోవాలన్న ఉద్దేశంతో అప్పటి ఐపీఎస్ అధికారి వ్యాస్ గ్రేహౌండ్స్ విభాగానికి రూపకల్పన చేశారు. నాటి



తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చినటువంటి సహకారంతో దాదాపు 700 ఎకరాల్లో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మావోయిస్టులు అడవుల్లో ఉండి ఏ విధంగా దాడులు చేస్తారో అలానే ఎదురు దాడులు చేసేవిధంగా కమాండోలకు శిక్షణ ఇస్తారు. పోలీస్ శాఖలో కొత్తగా జాయిన్ అయిన వారిలో ఆసక్తి గల మెరికల్లాంటి వారికి కఠిన తర్ఫీదునిచ్చి కమెండోలుగా తీర్చిదిద్దుతారు. అడవుల్లోని ప్రతికూల పరిస్థితులను తట్టుకుంటూ, ఆరు రోజుల పాటు మనగలిగేలా, రాత్రీపగలు అనే తేడాలేకుండా కనీసం 20 కిలోమీటర్లు నడవగలిగే విధంగా, ప్రత్యేక ఆయుధాలను ఉపయోగించే విధంగా ట్రైనింగ్ ఇస్తారు. గెరిల్లా యుద్ధతంత్రంలో గ్రేహౌండ్స్ పాటు పలు దేశాలకు చెందిన నిపుణులు గ్రేహౌండ్స్ పనితీరును పరిశీలించారు. ప్రాణాలనూ లెక్కచేయకుండా : ప్రాణాలు కూడా లెక్కచేయకుండా ఎంతో రిస్క్? చేసి ఇక్కడ పనిచేయాల్సి ఉంటుంది. అందువల్ల గ్రేహౌండ్స్‌లోకి వచ్చేవారికి ప్రత్యేక అలవెన్సులు ఇస్తారు. సివిల్ పోలీసులతో పోల్చుకుంటే సీఐ స్థాయి నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు అరవై శాతం, డీఎస్పీ ఆపై స్థాయివారికి 50 శాతం అధికంగా జీతభత్యాలను చెల్లిస్తారు. విధి నిర్వహణలో ఏదైనా ప్రమాదం లాంటివి జరిగితే ఎంత ఖర్చయినా ప్రభుత్వమే ఆ మొత్తాన్ని భరిస్తుంది.

Printed, Published & Owned by BATTU LAXMI NARAYANA ; Printed at BATTU PRINTERS, PLOT NO 30 .ROAD NO 2. MADHRA NAGAR. MANSURABAD .LBNAGAR R R DIST., TELANGANA, Published from BATTU.PUBLICATIONS, H.NO PLOT NO 30 .ROAD NO 2. MADHRA NAGAR. MANSURABAD .LBNAGAR, R R DIST. Editor: BATTU LAXMI NARAYANA, CELL:9951693876